క్లుప్తంగా

నేడు మంత్రి పెద్దిరెడ్డి పల్లెబాట


మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

చౌడేపల్లె: ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం మండలంలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి తెలిపారు. ఉదయం 7 గంటలకు సింగిరిగుంటలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. నూనెముద్దనపల్లె, నుంజార్లపల్లె, పేరావాండ్లపల్లె, పరికిదొన, దొనపల్లె, ఎగువ, దిగువ మల్లెల వారిపల్లె, చిన్నకంపల్లె, మొరుంకిందపల్లె, సామిరెడ్డిపల్లె, మడుకూరు, చౌడగానిపల్లె, గడ్డంవారిపల్లె, బీసీ కాలనీ, తెల్లనీళ్లపల్లె, యల్లంపల్లె, బత్తలాపురం, నాగిరెడ్డిపల్లె, గోసులకురప్పల్లె, చౌడేపల్లెలో పర్యటించనున్నారు.

నేటి నుంచి గ్రామ సభలు

శాంతిపురం: పెంచిన పింఛన్లు, కొత్తగా మంజూరైన 246 పింఛన్లన పంపిణీకి సోమవారం నుంచి గ్రామసభల నిర్వహించి, అందజేయనున్నట్టు ఎంపీపీ వసుంధర, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి తెలిపారు. ఈ నెల 6వ తేదీ వరకు పంచాయతీ కేంద్రాల్లో గ్రామ సభలు జరుగుతాయని చెప్పారు. తొలిరోజు సొన్నేగానిపల్లె, మఠం, ఎంకేపురం, దండికుప్పంలో జరిగే సభల్లో పెన్షన్ల పంపిణీ ప్రారంభం అవుతుందన్నారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

సదుం: మండలంలోని కొత్తపల్లె శ్రీవారి పాదక్షేత్రం, బూరగమంద ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో సోమవారం వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కొత్తపల్లెలో ఉత్తర ద్వార దర్శనం, హరికథ కాలక్షేపం, పాటకచేరి, అఖండ గోవింద నామ స్మరణ, అన్నదానం నిర్వహించనున్నారు. బూరగమందలో ఉత్తర ద్వార దర్శనం, ప్రత్యేక పూజలు, 3వ తేదీన ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, చక్రస్నానం, గ్రామోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు.

జిల్లా జట్టుకు నేలపల్లె విద్యార్థిని ఎంపిక


రెడ్డిచందన

పెద్దపంజాణి: మండలంలోని నేలపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి చదువుతున్న విద్యార్థిని రెడ్డిచందన అండర్-17 వాలీబాల్ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు హెచ్ఎం మోహనమ్మ, పీఈటీ తులసీరామరెడ్డి ఆదివారం తెలిపారు. త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు తరపున ఈ విద్యార్థి పాల్గొంటుందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు.

చెరుకుతోట దగ్ధం


చెరకుతోటలో మంటలు అదుపు చేస్తున్న సిబ్బంది

పుంగనూరు: మండలంలోని కొత్తపల్లెలో రవీంద్రారెడ్డికి చెందిన చెరకు తోట దగ్ధం అయ్యింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. ప్రమాదవశాత్తు చెరుకు తోటలో మంటలు ఎగిసిపడడంతో గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. అగ్నిమాపకశాఖాధికారి సుబ్బరాజు ఆధ్వర్యంలో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆదుపు చేశారు. ఈ సంఘటనలో చెరుకు కాలిపోయిందని, సుమారు రూ.2 లక్షలు ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా వేశామని అగ్నిమాపకశాఖాధికారి తెలిపారు. ప్రభుత్వం తనని ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

కనమనపల్లెలో నేడు వైకుంఠ ఏకాదశి వేడుకలు

గుడుపల్లె: మండలంలోని కనమనపల్లెలో ఉన్న శ్రీనివాసస్వామి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ పాలకమండలి సభ్యులు తెలిపారు. ఏకాదశి సందర్భంగా శ్రీనివాసస్వామికి వజ్ర కవచాలంకరణతో ప్రత్యేకంగా ఆలంకరిస్తారని చెప్పారు. స్వామివారి దర్శనానంతరం ఉత్తర ద్వార ప్రవేశానికి భక్తులకు అమస్తారని చెప్పారు. ప్రతి ఏడాది వైకుంఠ ఏకాదశి రోజున మాత్రమే స్వామి వారికి వజ్ర కవచాలంకరణ, ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.

దుప్పట్ల పంపిణీ


దుప్పట్లను పంపిణీ చేస్తున్న జగదీష్‌బాబు

రామకుప్పం(శాంతిపురం): రాజుపేట పంచాయతీలోని యానాది కాలనీలో 60 కుటుంబాలకు కుప్పం సాయిమాత సేవా ట్రస్టు ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. ఆదివారం కాలనీకి వచ్చిన ట్రస్టు వ్యవస్థాపకుడు జగదీష్‌బాబు మొత్తం 150 దుప్పట్లను అందజేశారు. కుప్పానికి చెందిన గుట్టపల్లె రామప్ప కుటుంబ సభ్యులు తమ తల్లి కమలమ్మ జ్ఞాపకార్థం వీటిని సమకూర్చినట్టు ఆయన తెలిపారు.


పుంగనూరు మండలం సింగిరిగుంటలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి


చౌడేపల్లె: కోటూరులో సీఎం, జగన్ మంత్రి పెద్దిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న పింఛన్‌దారులు


రొంపిచెర్లలో పింఛన్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ ఇబ్రహీంఖాన్

మలిసంధ్యకు సంక్రాంతి

కొత్త ఏడాదిలో ప్రభుత్వం పింఛన్ మొత్తం పెంచడంతోపాటు కొత్తగా మరింత మంది లబ్ధిదారులకు మంజూరు చేసి, తెల్లవారు జామునుంచే పంపిణీకి శ్రీకారం చుట్టింది. దీంతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర వర్గాలకు 15 రోజుల ముందే సంక్రాంతి పండుగ వచ్చినట్లు అయ్యింది. దీంతో పలువురు సీఎం జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాలు చేసి, సంబరాలు జరుపుకున్నారు.


సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని చూపుతున్న పెన్షన్ లబ్ధిదారులు

పుంగనూరు: మండలంలోని సింగిరిగుంట గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అలాగే మున్సిపాలిటీలోని కొత్తపేటలో కమిషనర్ నరసింహప్రసాద్ రెడ్డి, చైర్మన్ అలీమ్‌బాషా, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఫక్రుద్దీన్‌షరీఫ్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయా వార్డుకౌన్సిలర్లు, ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి క్యాలెండర్ మేరకు సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని కొనియాడారు.

ఆస్పత్రిలో ఉన్న వృద్ధురాలికి పెన్షన్ పంపిణీ


ఆస్పత్రిలో వృద్ధురాలికి పెన్షన్ ఇస్తున్న వలంటీర్

పుంగనూరు పట్టణంలోని రహమత్‌నగర్‌కు చెందిన ప్రాణాపాయ స్థితిలో ఉన్న వృద్ధురాలు ఫాతిమా (98)కు వలంటీర్ ఆస్పత్రికి వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. మదనపల్లెలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న స్థానిక వలంటీర్ సుజాత ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేసి, మానవత్వం చాటింది.

నూతన పింఛన్ల పంపిణీ

సదుం: మండలంలోని 18 పంచాయతీల్లో ఆదివారం పెంచిన పింఛన్లు పంపిణీ చేశారు. గ్రామ సారథులు, సచివాలయ కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.


పుంగనూరు రహమత్‌నగర్‌లో పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఫక్రుద్దీన్‌షరీఫ్ తదితరులు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

చౌడేపల్లె: పింఛన్ మొత్తం పెంచిన నేపథ్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి చిత్రపటాలకు ఆదివారం కోటూరులో పాలాభిషేకం చేశారు. సర్పంచ్ జయసుధమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు షాహీన ఆధ్వర్యంలో పాలాభిషేకం జరిపారు. కేక్ కట్ చేసి, సీనియర్ సిటిజన్‌లను శాలువతో సత్కరించారు. నాయకులు నాగభూషణరెడ్డి, హుస్సేన్, ఇమాంసాబ్ అస్లాం పాల్గొన్నారు.

నిరుపేదల జీవితాల్లో వెలుగులు

వి.కోట: నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ యువరాజు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చింతమాకులపల్లె, ఓగు పంచాయతీ సచివాలయాల పరిధిలోని నూతన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు

పింఛన్‌తోపాటు స్వీట్ల పంపిణీ

వి.కోట: పట్టణంలోని ఫింఛన్‌దారులకు వి.కోట సింగిల్‌విండో చైర్మన్ ధవనంభక్త నూతన పింఛన్లతో పాటు స్వీట్ బాక్సులు పంపిణీ చేశారు. వార్డు సభ్యుడు కుమార్ రాజా, మహిళా అధ్యక్షురాలు శశికళ, నాయకులు సరస్వతి, కృష్ణ పాల్గొన్నారు.

కుప్పంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కుప్పం: పింఛన్ కుప్పం మండలం నాయనూరులో గ్రామస్తులు సీఎం జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అలాగే రామకుప్పం మండలం వీర్నాగపురంలో వలంటీర్లు పొలాలకు వెళ్లి, వరికోత కోస్తున్న లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు.

పెరిగిన ఆనందం

కుప్పంరూరల్: మండలంలోని ఊరునాయునిపల్లెలో లబ్ధిదారులను ఒక్క చోటకు చేర్చి, సీఎం చిత్రపటం ఏర్పాటు చేసి, పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు జై జగన్ అంటూ నినాదాలు చేశారు. సర్పంచ్ ఝాన్సీ గిరిప్రసాద్ పాల్గొన్నారు.

పేదల కోసమే పెంపు

రొంపిచెర్ల: పేదల అభ్యున్నతి కోసమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ పెంచారని సర్పంచ్ ఇబ్రహీంఖాన్ అన్నారు. ఆయన ఆదివారం ముత్యాలమ్మగుడివీధిలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజ పాల్గొన్నారు.


సదుంలో పింఛన్ల పంపిణీ


పింఛన్లతో పాటు స్వీట్స్ అందజేస్తున్న ధవనంభక్త


కుప్పం: నాయనూరులో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం


వరి కోతలో ఉన్న కూలీలకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్

భగవద్గీత పఠనంతోనే విశ్వశాంతి

కుప్పంరూరల్: భగవద్గీత పఠనంతోనే విశ్వశాంతి సాధ్యమని ప్రబోధానంద సేవా సమితి కుప్పం ప్రతినిధి కృష్ణ అన్నారు. ఆదివారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలంలోని లక్ష్మీపురంలో ప్రబోధానంద రచించిన త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రతులను భక్తులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ భగవద్గీత పఠనంతో విశ్వశాంతితో పాటు జ్ఞానం, ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. కులమతాలకు అతీతంగా భగవద్గీత పఠనం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్, కృష్ణారెడ్డి, శరవణ, నాగరాజు, మంజునాథ్‌శెట్టి, శివ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.


భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేస్తున్న సేవా సమితి అధ్యక్షులు

భగవద్గీత పుస్తకాల పంపిణీ

బైరెడ్డిపల్లె: త్రైత్త సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని బేలుపల్లెలో భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు అశోక్‌బాబు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రజలు ఉదయం నుంచి రాత్రి వరకు ఎన్నో ఆలోచనలతో సుఖం లేకుండా దేవుణ్ని తలుచుకునే స్థితిలో కూడా లేదన్నారు. దీంతో భగవద్గీత పుస్తకాలు కొంత సేపు పఠిస్తే మనస్సు తేలిక పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళెం, వికోట, పలమనేరు సేవాసమితి అధ్యక్షుడు బాలాజీ, భాస్కర్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ప్రబోధానంద సేవా సమితి ప్రతినిధులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




కైగల్ జలపాతం వద్ద పర్యాటకుల సందడి, భక్తులతో కిటకిటలాడిన కీలపట్ల కోనిటిరాయుని ఆలయం, జలకంఠేశ్వరస్వామి ఆలయంలో భక్తులు

పుంగనూరు: నూతన సంవత్సర సందర్భంగా ప్రజలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం వేకువజాము నుంచి పట్టణంలోని కళ్యాణ వెంకట్రమణస్వామి, సోమేశ్వరస్వామి, భోగనంజుండేశ్వరస్వామి, విరూపాక్షి అమ్మవారి ఆలయంతో పాటు షిరిడీసాయిబాబా మందిరంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ నిర్వాహకులు, అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

పర్యాటకులతో కైగల్ జలపాతంలో సందడి

బైరెడ్డిపల్లె: కొత్త ఏడాది సందర్భంగా పర్యాటక ప్రాంతమైన కైగల్ జలపాతం వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. రాష్ట్రంతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పర్యాటలకు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆ ప్రాంతం జనసందోహంతో నిండిపోయింది. డీసీసీబీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మ నివాసం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వైఎస్సార్ సీపీ ముఖ్యనేతలు ఆమెను కలిసి కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని కపిలేశ్వరస్వామి, కాళభైరవేశ్వరస్వామి, ధ్యానాభిరామ స్వామి, సోమేశ్వరస్వామి, కల్యాణవెంకటరమణ స్వామి, చెన్నకేశవస్వామి ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో రద్దీ నెలకొంది. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

గ్రామాల్లో కొత్త శోభ

గంగవరం: నూతన సంవత్సర వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లో మహిళలు ఇళ్ల ముందు కల్లాపు చల్లి, రంగవల్లులు తీర్చిదిద్దారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు పలు ఆలయాల్లోని దేవతామూర్తులను దర్శించుకున్నారు. కీలపట్ల కోనేటిరాయుని ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కీలపట్ల ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నేతలు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గరిరాజారెడ్డి, చలపతిరెడ్డి తదితరులు తోటకనుమలోని ఎమ్మెల్యే వెంకటేగౌడని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కిటకిటలాడిన ఆలయాలు

కుప్పం: కొత్త సంవత్సరం సందర్భంగా ఆదివారం కుప్పం పరిసర ప్రాంతంలోని దేవాలయాల్లో భక్తులు కిటకిటలాడాయి. పట్టణ సమీపంలోని లక్ష్మీపురం వరదరాజులు దేవాయానికి ఉదయం నుంచి భక్తులు స్వామివారికి దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సుధీర్, కౌన్సిలర్లు, సిబ్బంది కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. లక్ష్మీపురం వరదరాజులు దేవాలయంలో రెస్కో చైర్మన్ సెంథిల్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

కొత్త ఏడాదికి ఘన స్వాగతం

పెద్దపంజాణి: కొత్త ఏడాదికి మండల వాసులు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ముగ్గులు, గొబ్బెమ్మలతో ప్రతి ఇంటా కొత్త శోభ కనిపించింది. దేవాలయాల్లో సందడి నెలకొంది. ప్రత్యేక పూజల్లో జనం పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడిగా గడిపారు.

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

శాంతిపురం: ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా ఆదివారం దైవ దర్శనం కోసం భక్తులు ఆలయాలకు పోటెత్తారు. నడింపల్లెలోని వేంకటేశ్వర స్వామి, బెండనకుప్పం వద్ద ఉన్న చక్రనామాంకిత లక్ష్మి ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. కనుమలదొడ్డి వద్ద వేంకటేశ్వరస్వామి, సోగడబళ్లలో ప్రసన్న గురుమూర్తి ఎల్లమాంబ, కెనమాకులపల్లె లక్ష్మీనారాయణస్వామి ఆలయాల్లోనూ విశేష పూజలు నిర్వహించారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని గుడివంక గంగాధరేశ్వరస్వామి, సుబ్రమణ్యస్వామి, తదితర ఆలయాలను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. భక్తుల దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలను అందించారు.

దుప్పట్ల పంపిణీ

చౌడేపల్లె: నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వాస్పత్రి వద్ద ఆదివారం దాత చిట్రెడ్డిపల్లెకు చెందిన వెంకటరమణ దంపతులు దుప్పట్లు పంపిణీ చేశారు. గడ్డంవారిపల్లె రోడ్డు, యానాదిపాళెం వద్ద ఉన్న ఎస్టీలకు దుప్పట్లు అందజేశారు.


లక్ష్మీపురం గ్రామంలో స్వామివారి దర్శనానికి క్యూకట్టిన భక్తులు


కుప్పం మున్సిపల్ కార్యాలయంలో సంబరాలు జరుపుకుంటున్న నేతలు


నడింపల్లెలోని దేవాలయంలో క్యూలో వేచి ఉన్న భక్తులు


చౌడేపల్లెలో పేదలకు దుప్పట్లు అందజేస్తున్న దాత వెంకటరమణ

మంత్రి పెద్దిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ


సదుం: మంత్రి పెద్దిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

సదుం: నూతన సంవత్సరం సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పలువురు కలసి, ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రాతివారిపల్లె అతిథి గృహంలో ఉన్న ఆయన్ని జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్ప గుచ్ఛాలు అందజేసి, శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీ రెడ్డెప్ప, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్, పుంగనూరు నియోజకవర్గ పరిశీలకుడు జింకా చలపతి, డీఎఫ్ఓ చైతన్యరెడ్డి, డీఎస్పీ సుధాకర్‌రెడ్డి, ఏపీ ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన నాయకులు: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని శనివారం పలువురు నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రాతివారిపల్లెలో ఆయన్ని కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పగుచ్ఛాలు, శాలువతో సన్మానించారు.

ఎమ్మెల్యేని కలిసిన నాయకులు: ఎర్రాతివారిపల్లెలో ఉన్న తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిని ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలిపిన నేతలు

రొంపిచెర్ల: రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి తలకోనలో సిద్ధేశ్వస్వామి వారిని దర్శించుకుని సదుం గ్రామానికి వెళుతుండగా రొంపిచెర్ల క్రాస్ రోడ్డులో పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి, ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, తహసీల్దార్ మురాషావలి, సింగిల్‌విండో అధ్యక్షుడు దేవులపల్లె హరినాథరెడ్డి, వైస్ ఎంపీపీలు విజయశేఖర్, నూలు రెడ్డెప్ప, సర్పంచ్‌లు


ఎంపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న జెడ్పీ చైర్మన్

ఇబ్రహీంఖాన్, నాగిరెడ్డి, అన్వర్‌బాషా, సుధారాణి, సుష్మా, హేమలత తదితరులు మంత్రి, ఎంపీని కలసి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.

ప్రజాప్రతినిధులకు పుష్ప గుచ్ఛాలు అందజేసిన నేతలు

పెద్దపంజాణి: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీలు మిథున్‌రెడ్డి, రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడ, డీసీసీబీ చైర్మన్ రెడ్డెమ్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఇందులో ఎంపీపీ రెడ్డెప్ప, వైస్ ఎంపీపీ జీడీ.బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు సుష్మకీర్తి, కో-ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, సింగిల్‌విండో చైర్మన్ శంకరప్ప, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హరినాథ్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శులు సుహేబ్, మాకయ్య, తమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటేగౌడకు..

వి.కోట: నూతన సంవత్సరం సందర్భంగా మండల ప్రజాప్రతినిధులు, అధికారులు ఆదివారం ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ యువరాజు, వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌కు మొక్కలు అందజేశారు.అలాగే జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తిరుపతిలోని ఎంపీ స్వగృహంలో ఎంపీ మిథున్‌రెడ్డిని కలసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.


సదుం: ఎంపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే చింతల


పెద్దపంజాణి: ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ రెడ్డెప్ప


పెద్దపంజాణి: జెడ్పీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్


వికోట: ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ యువరాజు

రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు పుంగనూరు బాలికలు


రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

పుంగనూరు: రాష్ట్రస్థాయి బాలికల త్రోబాల్ జట్టుకు పుంగనూరు ఎంపిక చేసినట్లు శ్రీకృష్ణారెడ్డి చైతన్య ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ప్రభుత్వాస్పత్రి కమిటీ చైర్మన్ డాక్టర్ శరణ్, భాస్కర్‌రెడ్డి రాష్ట్రస్థాయి జట్టును అభినందించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఏకాంబరం కుప్పంలో జరిగిన అండర్ -14 బాలికల జట్ల ఎంపికలో తమ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. వీరు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులను విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

అమ్మవారి సేవలో మదనపల్లె న్యాయమూర్తి

చౌడేపల్లె: బోయకొండ గంగమ్మను ఆదివారం మదనపల్లె రెండో అదనపు న్యాయమూర్తి ఎస్వీ చలపతి రావు, కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ చైర్మన్ మిద్దింటి శంకర్‌నారాయణ, ఈఓ చంద్రమౌళి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలను న్యాయమూర్తికి అందజేశారు. వేదపండితుల ఆశీర్వచనం పలికారు, అలాగే బెంగళూరుకు చెందిన హర్షిత్ గౌడ అన్నప్రసాదం నిర్వహణకు రూ.10 వేలు విరాళమిచ్చారు.


బోయకొండ గంగమ్మ ఆలయం వద్ద మదనపల్లె కోర్టు న్యాయమూర్తి చలపతిరావు తదితరులు

క్రైస్తవుల వనభోజనాలు

పుంగనూరు: పట్టణంలోని ఎన్ఎస్ పేటలోని బంగ్లా తోటలో ఆదివారం క్రైస్తవులు వన భోజనాలు, క్రీడా పోటీలు నిర్వహించారు. క్రైస్తవులు నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి, సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రాఖేష్‌ప్రమోద్, కార్యదర్శి రవికుమార్, కోశాధికారి సురేష్ కిస్టఫర్, భరత్ భూషణ్, భాస్కర్, మధుబాల, నితీన్‌కుమార్, ఉదయ్‌కుమార్, చిట్టి తదితరులు పాల్గొన్నారు.


పుంగనూరులో వాలీబాల్ ఆడుతున్న క్రైస్తవులు

ఆత్మహత్యకు యత్నించిన మహిళ మృతి


భవానీ(ఫైల్)

వి.కోట: పదిహేను రోజుల ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించిన మహిళ కుప్పం పీఈఎస్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని మట్టిగుట్టపల్లెకు చెందిన గుర్రప్ప కుమారుడు మంజునాథ్‌కు మండలంలోని ఎరినాగేపల్లెకు చెందిన భవానీ(26)కు పదేళ్ల క్రితం పెళ్లయింది. వీరికీ ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. అయితే కొంతకాలంగా అత్త, ఆడపడుచు, భర్త తనను వేధిస్తున్నారని గతంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఈ క్రమంలో డిసెంబర్ 16 తేదీన కుటుంబ కలహాలతో భవానీ పురుగుల మందు తాగింది. గుర్తించిన కుటుంబ సభ్యులు ఆమెను కుప్పం పీఈఎస్‌కు తరలించారు. అక్కడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అత్తింటి వేధింపుల కారణంగానే భవానీ ఆత్మహత్య చేసుకుందని భవాని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రసాద్ బాబు తెలిపారు.